# విశాలాంధ్ర

## తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు

బుధవారం 20 జూన్ 2018 — 12 పేజీలు


# పలువురికి డాక్టరేట్లు





విశాలాంధ్ర-కాకినాడ : పరిశీలకుల బృందం సిఫార్సు మేరకు సి.గోపి సిద్ధాంత వ్యాసం 'డిజైన్, సింథసిస్, స్పెక్ట్రోస్కోపిక్ క్యారెక్టరైజేషన్ అండ్ బయోలాజికల్ యాక్టివిటీస్ ఆఫ్ నోవల్ నైట్రోజన్, సల్ఫర్ బేస్డ్ హెటిరోసైక్లిక్ చాల్కోన్/ఎజో డై/ స్కిఫ్ బేస్ డెరివేటివ్స్' జేఎన్‌టీయూకే అధికారులచే ఆమోద ముద్ర పొంది 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఫార్మశీ విభాగంలో లభించింది. గోపి తన సిద్ధాంత వ్యాసాన్ని రాజమహేంద్రవరంలోని గైట్ స్కూల్ ఆఫ్ ఫార్మశీ ప్రిన్సిపాల్ డా.ఎం.డి.ధనరాజు, విశాఖపట్నం ఆంధ్రా యూనివర్శిటీలోని ఏయు కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ప్రొఫెసర్ డా.వి.గిరిజాశాస్త్రి పర్యవేక్షణలో సమర్పించారు. ప్రస్తుతం ఈయన రాజమహేంద్రవరం గైట్ స్కూల్ ఆఫ్ ఫార్మశీలోని ఫార్మశీ విభాగం నందు అసోసియేట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.

అలాగే వి.శ్రీనివాసరావు సిద్ధాంత వ్యాసం 'ఎకౌస్టిక్, థెర్మోడైనమిక్ అండ్ స్పెక్ట్రోస్కోపిక్ స్టడీస్ ఆన్ మాలిక్యులర్ ఇంటరాక్షన్స్ ఆఫ్ అయానిక్ లిక్విడ్స్ (ఇఎంఐఎం) (బిఎఫ్4)/ (బిఎంఐఎం) (బిఎఫ్4) విత్ అమైన్స్ (ఎనిలిన్/ ఎన్-మిథైల నిలైన్)' జేఎన్‌టీయూకే అధికారులచే ఆమోద ముద్ర పొంది 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఫిజిక్స్ విభాగంలో లభించినది. శ్రీనివాసరావు తన సిద్ధాంత వ్యాసాన్ని గుంటూరులోని వాసిరెడ్డి వెంకటాద్రి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఫిజిక్స్ ప్రొఫెసర్ డా.టి.విజయకృష్ణ, తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌లోని జెఎన్‌టియుహెచ్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఫిజిక్స్ ప్రొఫెసర్ డా.పి.మధుసూదనరావు పర్యవేక్షణలో సమర్పించారు.ప్రస్తుతం ఈయన తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌లోని గవర్నమెంట్ సిటీ కాలేజ్ ఫిజిక్స్ విభాగం నందు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.

అలాగే సిహెచ్.తారకరామారావు సిద్ధాంత వ్యాసం "ఆప్టిమైజేషన్ ఆఫ్ టాబ్లెట్ ఫార్ములేషన్ ఆఫ్ సెలెక్టడ్ బిసిఎస్ క్లాస్ 2 యాంటీహైపర్‌టెన్సివ్ డ్రగ్స్ బై ఫ్యాక్టోరియల్ డిజైన్స్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొంది పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఫార్మశీ విభాగంలో లభించింది.తారక రామారావు తన సిద్ధాంత వ్యాసాన్ని విశాఖపట్నం ఆంధ్రా యూనివర్శిటీలోని ఏయు కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ రిటైర్డ్ ప్రొఫెసర్ డా.కెపిఆర్. చౌదరి, విశాఖపట్నం ఆంధ్రా యూనివర్శిటీలోని ఏయు కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ప్రొఫెసర్ డా.పి.రాజేశ్వరరావు పర్యవేక్షణలో సమర్పించారు. ప్రస్తుతం తారక రామారావు శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్లలోని శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఫార్మశీ కళాశాలలో ఫార్మశీ విభాగం నందు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.


# సాక్షి 24/7

తూర్పుగోదావరి

బుధవారం 20-6-2018

EAST GODAVARI

గరిష్ఠం 39.8° / కనిష్ఠం 29.4°


## ముగ్గురికి జేఎన్‌టీయూకే డాక్టరేట్లు


గోపి


శ్రీనివాసరావు


తారకరామారావు

బాలాజీచెరువు(కాకినాడ): డిజైన్ సింథసిస్ స్పెక్ట్రోస్కోపిక్ క్యారక్టరైజేషన్ అండ్ బయోలాజికల్ యాక్టివిటీస్ ఆఫ్ నోవల్ నైట్రోజన్ సల్ఫర్ బేస్డ్ హెటిరోసైక్లిక్ చాల్కోన్‌ఎజో డైస్కిఫ్‌బేస్ డెరివేటివ్స్ సిద్ధాంతానికి మంగళవారం జేఎన్‌టీయూకే డాక్టరేట్ ప్రకటించింది. రాజమండ్రి గైట్ కళాశాలలో ఫార్మాశీ విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ సి.గోపి ఈ సిద్ధాంత వ్యాసం రచించారు. అలాగే హైదరాబాద్ గవర్నమెంట్ సిటీ కళాశాలలో ఫిజిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ వి.శ్రీనివాసరావు ఎకౌస్టిక్ థెర్మోడైనమిక్ అండ్ స్పెక్ట్రోస్కోపిక్ స్టడీస్ అన్ మాలిక్యులర్ ఇంటరాక్షన్ ఆఫ్ ఆయానిక్ లిక్విడ్ అంశంపై సిద్ధాంత వ్యాసం రచించగా డాక్టరేట్ ఇచ్చింది. ఆప్టిమైజేషన్ ఆఫ్ టాబ్లెట్ ఫార్ములేషన్ ఆఫ్ సెలక్టడ్ బీసీఎస్ క్లాస్- 2 యాంటీహైపర్‌టెన్సివ్ డ్రగ్స్ బై ఫ్యాక్టోరియల్ డిజైన్ అంశంపై సిద్ధాంత వ్యాసం రచించిన శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్లలోని వెంకటేశ్వర ఫార్మశీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ సీహెచ్ తారకరామారావుకు డాక్టరేట్ లభించింది.